Nayi Disha
inform · connect · empower

# సెరిబ్రల్ పాల్సీ ఫాక్ట్‌షీట్

## సెరిబ్రల్ పాల్సీ(CP) అంటే ఏమిటి ?

CP అనేది కదలిక మరియు భంగిమకు సంబంధించిన నాడీసంబంధిత రుగ్మత. ఇది కండరాలు, కదలిక, సమతుల్యత మరియు భంగిమలను ప్రభావితం చేస్తుంది. ఇది తరచుగా నేర్చుకోవడం, మాట్లాడటం, తినడం, వినికిడి మరియు దృష్టి యొక్క ఇబ్బందులతో ముడిపడి ఉంటుంది.

మెదడు యొక్క ప్రభావిత ప్రాంతాన్ని బట్టి CP నాలుగు రకాలుగా విభజించబడింది.



**స్పాస్టిక్ 70 - 80%**

సెరిబ్రల్ కార్టెక్స్ దెబ్బతినడం లేదా అభివృద్ధి వ్యత్యాసాలతో సంబంధం ఉన్న బిగుసుకున్న కండరాలు

**డిస్ కైనెటిక్ 6%**

బేసల్ గ్యాంగ్ లియా నష్టంతో సంబంధం ఉన్న నియంత్రించలేని కదలికలు(డిస్ కైనసిస్)


**ఎటాక్సిక్ : 6%**

సెరిబెల్లమ్ దెబ్బ తినడానికి సంబంధించిన సమతుల్యత మరియు సమన్వయం(అటాక్ సియా).

**మిక్స్డ్**

మిశ్రమ,రెండు లేదా అంతకంటే ఎక్కువ రకాల కలయిక, మెదడు యొక్క బహుళ ప్రాంతాలకు నష్టంతో సంబంధం కలిగి ఉంటుంది.

మెదడు దెబ్బతినడం వలన ప్రభావితమైన శరీరం యొక్క సంఖ్య మరియు వైపు(side) ఆధారంగా స్పాస్టిక్ CP మరింత విభజించబడుతుంది.



మోనో ప్లీజియా హెమిప్లీజియా డైప్లీజియా క్వాడ్రిప్లీజియా

## CP నిర్ధారణకు ప్రారంభ సంకేతాలు ఏమిటి?

**గమనిక:** ఇవే సంకేతాలు వేరే వ్యాధులలో కూడా ఉండవచ్చు. ఇవి సూచనకు మాత్రమే.CP నిర్ధారణకు న్యూరోలాజికల్ పరీక్ష తప్పనిసరిగా చేయించాలి.

- వయసుకు తగ్గ మోటార్(కదలికలకు సంబంధించి)ఎదుగుదల ఉండకపోవడం. ఉదాహరణ:
    - 3 నెలల వయసు దాటినా కూడా పిడికిలి విప్పకుండా ఉంచడము
    - 4 నెలల వయసు దాటినా కూడా తల నిలపక పోవడము
    - 10 నెలలకు కూడా సహాయం లేకుండా కూర్చోలేక పోవడము
    - 18 నెలలు దాటినా కూడా సొంతంగా నడవలేక పోవడము లేదా సహాయకుడు లేకుండా అడుగులు వేయలేకపోవడము
- కండరాలు బలహీనంగా లేదా బిగుసుకుని ఉండడము
- చేయి మరియు కాలు కీళ్లు పూర్తిగా తెరవకపోవడం
- తల చుట్టుకొలత చిన్నగా ఉండడము
- 1- 2 సంవత్సరాల వయసులో శారీరక కదలికల మీద నియంత్రణ లేకపోవడము ఉదా: రెండు కాళ్ళు దగ్గరకు పెట్టి నడవడం లేదా కాలివేళ్ళ మీద నడవడం లేదా తడబడుతూ నడవడం
- 3 - 4 సంవత్సరాల పిల్లాడు బంతిని కాలితో తన్నడానికి, పట్టుకోవడానికి మరియు ఎత్తు ఎక్కడానికి ఇబ్బంది పడడము

పిల్లల యొక్క మోటార్ ఘటనల గురించి తెలుసుకోవడము, వాళ్లలోని మోటార్ అభివృద్ధి (కదలికలకు సంబంధించిన) లోని ఆలస్యాన్ని గుర్తించడానికి సహాయపడుతుంది, అది CP ఉనికిని సూచిస్తుంది.

## CP ఉన్న పిల్లలలో చూడవలసిన విషయాలు ఏమిటి?



గమనిక: ప్రతి బిడ్డకు ఈ లక్షణాలు ఉండవు. కానీ తెలుసుకోవడం చాలా ఉపయోగకరము.

CP ఉన్న పిల్లాడికి ఈ క్రింది లక్షణాలు ఉండవచ్చు:


- మూర్ఛ లేదా మూర్ఛల లక్షణం
- బలహీనమైన వినికిడి, దృష్టి లోపాలు- దయచేసి డాక్టర్ దగ్గర పరీక్ష చేయించండి
- తినడంలో ఇబ్బందులు - దయచేసి మీ బిడ్డకు ఎలా ఆహారం ఇవ్వాలి అన్నదాని గురించి డాక్టర్ సలహా తీసుకోండి
- భాష అర్థం చేసుకోవడంలో, మాట్లాడటంలో లోపాలు
- నేర్చుకోవడాన్ని ప్రభావితం చేసే శ్రద్ధ మరియు ప్రణాళిక ఇబ్బందులు
- నేర్చుకోవడంలో ఇబ్బందులు లేదా మేధో వైకల్యం
- మలబద్ధకం
- పేలవమైన మూత్రాశయ నియంత్రణ

మెదడును ప్రభావితం చేయని వ్యాధి లేకుండా ఉన్నప్పటికీ కండరాలు మరియు ఎముకలలో మార్పులు కాలక్రమేణా అధ్వానంగా మారుతాయి.

కదలిక చికిత్స మరియు భంగిమ నిర్వహణతో ప్రారంభ జోక్యం శరీర నిర్మాణం మరియు పనితీరు యొక్క తీవ్రతను తగ్గిస్తుంది.

## CP ప్రారంభ సంకేతాలు గుర్తించితే ఏమి చేయాలి? ఎవరిని కలవాలి?

మీ పిల్లల ఆరోగ్యం గురించి మీకు ఆందోళన కలిగించే సంకేతాలను గుర్తించినట్లయితే, ధృవీకరించబడిన వైద్యుని సలహాలు తీసుకోండి.




## నా బిడ్డకు CP రావడానికి గల కారణాలు ఏమిటి?



క్రింది కారణాల వల్ల సంభవించవచ్చు:

- అసాధారణ మెదడు నిర్మాణం, జన్యుపరమైన లేదా తెలియని కారణాల వల్ల
- ప్రసవ సమయంలో లేదా పుట్టినప్పుడు మెదడుకి గాయం కావడం వల్ల
- నెలలు నిండకముందే ప్రసవం అయిన పిల్లలలో

## CP ని డాక్టర్ ఎలా నిర్ధారిస్తారు?

పిల్లల మోటారు అభివృద్ధిలో ఆలస్యాన్ని శిశువైద్యుడు (పీడియాట్రీషియన్) సమీక్షిస్తారు.



- పూర్తి నాడీ పరీక్ష ద్వారా భంగిమ, కండరాల కదలిక, ప్రతిచర్యలలో ఏదైన ఆలస్యం అనేది జరుగుతోందా అనేది పిల్లలలో అంచనా వేయబడుతుంది.

- CT స్కాన్ లేదా MRI మరియు ECG వంటి పరీక్షలు కొంతమంది పిల్లలలో మెదడు దెబ్బతిన్న ప్రాంతాన్ని గుర్తించడానికి మరియు దాని కారణాన్ని మరియు ఏదైనా అనుబంధాన్ని నిర్ధారించడానికి, తగిన చికిత్స విధానానికి దోహద పడతాయి.

శిశువైద్యుడు లేదా న్యూరాలజిస్ట్ చేత CP నిర్ధారణను నిర్ధారించడం చాలా ముఖ్యం, ఇతర న్యూరో - అభివృద్ధి లోపాలు CP గా తప్పుగా లేబుల్ చేయబడవచ్చును.

**రోగ నిర్ధారణ యొక్క ధృవీకరణ కోసం అడగడానికి వెనుకాడవద్దు.**





# సాక్ష్యాధారిత CP చికిత్సా విధానములు?



**గమనిక:**

ఒక్కో CP పిల్లవాడి చికిత్స ఈ క్రింది వాటి మీద ఆధారపడి ఉంటుంది.

- పిల్లల వయస్సు
- CP యొక్క రకం
- CP యొక్క తీవ్రత & అనుబంధ ఇబ్బందులు

- ఫిజికల్ థెరపీ
- మాట్లాడుట మరియు భాషా చికిత్స, సంభాషణను మెరుగుపరచడానికి పరికరాలను ఉపయోగించుట
- వృత్తి థెరపీ (ఆక్యుపేషనల్ థెరపీ/OT)
- ప్రవర్తన థెరపీ (బిహేవియర్ థెరపీ/BT)
- కండరాల వ్యాకోచం లేదా మూర్ఛల వంటి లక్షణాలను నియంత్రించడానికి మందులు
- వెన్నెముక లేదా వెన్నుపాము శస్త్రచికిత్స ( స్కోలియోసిస్ మరమత్తు చేయడానికి మరియు బిగుసుకున్న కండరాలను సరిచేయడానికి)
- కండరాల విడుదల మరియు టెండాన్ - సాగదీయడానికి శస్త్రచికిత్స
- ఆర్థోటిక్స్, బ్రెసస్ లేదా ఇతర పరికరాల సహాయంతో నిలబడటం, భంగిమను సరిచేయడం మరియు కండరాల నియంత్రణ



మీ చికిత్సకుడు నుండి, పిల్లవాడు కూర్చోడానికి, నిలబడటానికి మరియు కదలడానికి ఎలా సహాయం చేయాలో తప్పక తెలుసుకోండి. ఇది కండరాల మరియు ఎముకల వైకల్యాలను నివారిస్తుంది. కండరాలను ఉపయోగించనిచో అవి పెరగవు.

# CP పిల్లల పాలన మరియు ఆహార పోషణ -

CP ఉన్న పిల్లలు తరచుగా నమలడంలో మరియు మింగడంలో సమస్యలను ఎదుర్కొంటారు - ఆహారం వారి అన్నవాహిక మార్గం లోకి వెళ్లకుండా తప్పుగా ఊపిరితిత్తులలోనికి వెళ్ళడం వల్ల వారికి ఛాతి సమస్యలు ఏర్పడుతాయి.



మీరు తప్పకుండా గమనించవలసిన విషయాలు:

- పిల్లలకు సరైన భంగిమలోనే ఆహారం తినిపించాలి (తినేటప్పుడు తల నిలువుగా పట్టుకోవాలి - పిల్లలకు ఒడిలో పడుకున్న భంగిమలో మరియు తల దించి తినిపించరాదు).
- ఆహారం యొక్క స్థిరత్వం సరైనదిగ ఉండాలి - ఇది నీరుడుగా లేదా చాలా మందంగా ఉండరాదు.
- పిల్లలకు తగినంత పోషకాహారం అందించాలి. మీ పిల్లవాడికి అనువైన ఆహారం గురించి వైద్యుడి సలహా తీసుకోండి. కండరాల పెరుగుదలకు పోషకాహారం అత్యంత అవసరం.

# మీరు ఒంటరి కాదు - సహాయం మరియు మార్గదర్శకత్వ సూచనలు :



**మీ పిల్లల కోసం ఉత్తమమైన దానిని చేయండి**

- ✓ మీ పిల్లలకు ఎలా సహాయం చేయాలో ఆలోచించి, ప్రణాళికను తయారు చేసుకోండి.
- ✓ మీ పిల్లలకు సహాయం చేయడంలో మొత్తం కుటుంబం పాల్గొనేలా చేయండి.
- ✓ పిల్లవాడిని సరదా కార్యక్రమాలలో పాల్గొనేలా చేయండి.
- ✓ మీ పిల్లలతో సాధ్యమైనంత వరకు సంభాషించండి మరియు సమయము గడపండి.
- ✓ క్రమం తప్పకుండ రోజు అవయవాల కదలికలను సక్రమంగా చేయడం CP నిర్వహణకు కీలకం. అవయవాలను ఎంత ఎక్కువగా కదిలించి, ఉపయోగిస్తే అంత తక్కువ వైకల్యం ఉంటుంది.

---

**ఈ ప్రక్రియలో మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోవాలని గుర్తుంచుకోండి**

- ✓ మీ ఇతర పిల్లలను విస్మరించవద్దు.
- ✓ మీ ఆరోగ్యం కోసం శారీరక వ్యాయాయం చేయండి మరియు విశ్రాంతి తీసుకోండి.
- ✓ మీ కుటుంబంలోని మిగిలిన వారితో సమయం గడపాలని గుర్తుంచుకోండి.

---

**మీరు సమాజానికి తిరిగి ఇవ్వడానికి సహాయం చేయండి**

- ✓ మీ సమీపంలో ఉన్న తోటివారి సహాయక బృందంలో చేరండి.
- ✓ మీ అనుభవాన్ని ఇతర తల్లిదండ్రులతో పంచుకోండి.
- ✓ మీరు CP గురించి సంఘంలో అవగాహన పెంచండి మరియు CP కి సంబంధించిన అపోహాలను తొలగించండి.

## CP కి నివారణ ఉందా?
## గుర్తుంచుకోండి,

- CPకి కారణమైన మెదడుకి అయిన శాశ్వత గాయానికి చికిత్స లేదు, కానీ CP ఉన్న పిల్లలు అభివృద్ధి చెందగలరు మరియు సాధారణ జీవితాన్ని గడపగలుగుతారు.
- పిల్లల కోసం ఉత్తమ ఎదుగుదలను సాధించడానికి వీలైనంత త్వరగా చికిత్సను ప్రారంభించండి.
- పిల్లలకి సహాయం చేయడంలో మొత్తం కుటుంబం పాలుపంచుకోండి.
- ఇతర తల్లిదండ్రులు మరియు నిపుణుల నుండి సహాయం కోరండి.
- సామాజిక హేళనలను విస్మరించండి, మీ బిడ్డ ప్రత్యేక బిడ్డ మరియు మీరు ప్రత్యేక తల్లిదండ్రులు.

### మార్చి CP అవగాహన నెల

- ప్రారంభ జోక్యంతో, కుటుంబ సభ్యుల మరియు ఉపాధ్యాయుల అండతో, CP తో ఉన్న వ్యక్తులు మంచి జీవితంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నారు.
- ఒక రోగ నిర్ధారణ జీవితంలో సంతోషానికి, శ్రేయస్సుకు అవరోధం కానీయకండి.

CEREBRAL PALSY

## నకిలీ వైద్యుల పట్ల జాగ్రత్త వహించండి

### గుర్తుంచుకోండి,

CP కి నివారణ ఉంది అనే వాదనల నుండి ప్రయోజనం పొందడానికి మరియు డబ్బు సంపాదించడానికి చాలామంది ఉన్నారు.

దయచేసి మీ నిస్సహాయత మరియు నిరాశలను మీ పిల్లల ఆరోగ్య విషయంలో దరిచేరనీయకండి.
పూర్తి సమాచారం మరియు అవగాహన కలిగిన తల్లిదండ్రులు మాత్రమే తమ పిల్లలకు సమర్థవంతమైన సంరక్షణను అందించగలరు.


మాకు కాల్ చేయండి
+91 84484 48996

www.nayi-disha.org

మీ సలహాలను లేదా ప్రశ్నలను మాకు రాయడానికి సంకోచించకండి
contactus@nayi-disha.org

@nayidisharesourcecentre